

# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

గురువారం 19 సెప్టెంబర్ 2024

4 పేజీలు




## దుర్గగుడిలో..

దుర్గ గుడిలో కోటా ప్రసాద్ అనే వ్యక్తి అభిషేక పండిట్ అనే పోస్టులో ఉద్యోగం కొనసాగిస్తూ ఉండేవాడు. అయితే కోటా ప్రసాద్ విషయాల్లోకి వెళ్ళగా పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. మనం ప్రతినిధి లోతుగా విష యాల్ని విచారించగా అసలు అభిషేక పండిట్ అనేవారు కేవలం శివాలయంలోకి మాత్రమే అనుమతి ఉంటుంది. అయితే ఈ కోటా ప్రసాద్ అనేక రకాల దొడ్డిదారుల నుండి శివాలయంకి మాత్రమే పనిచేయాల్సి ఉన్న పోస్ట్ నుండి అమ్మవారి దేవాలయంలోకి వచ్చి అంతటితో ఆగకుండా అధికారులను లోబరుచుకొని ముడుపులు చెల్లించి ఉప ప్రధాన అర్చకుడిగా ఎదిగాడని సమాచారం. తనకు అనుకూలమైనటువంటి అధికారులను ఆలయ ఈవోలుగా తీసుకు రాగలగటం తనకు వ్యతిరేకంగా ప్రవర్తించిన ఈవో లను బదిలీ చేయగలిగే సమర్థుడుగా ఎదిగాడని ఆరోపణలు లేకపోలేదు. ఇదే విషయం పై గత టిడిపి ప్రభుత్వం 2016 సంవత్సరం లో ఇతని మీద ఉన్న ఆరోపణల గురించి అధికారులు లోతుగా విచారణ చేసి నిర్ధారణ చేసుకొని ఉద్యోగ బదిలీ పై అన్నవరం దేవస్థానంకి బదిలీ చేయడం జరిగింది.

# గోల్మాల్ గోవిందా..



## దుర్గగుడిలో ఈవో ఉన్నట్టా లేనట్టా...?

### ఎపిసోడ్ 3

**విజయవాడ, సెప్టెంబర్ 18, మనం న్యూస్ :** మరల తిరిగి 2018 సంవత్సరంలో దుర్గ గుడికి రావడం జరిగింది. టిడిపి ప్రభుత్వం ఉన్నంతకాలం తన పని తను చేసు కుంటూ ఉంటూ 2019లో వైసిపి ప్రభుత్వం రాగానే మళ్లీ ఇతను తన గత వైఖరి లోనే పనిచేస్తున్నట్టుగా పలువురు ఆలయ సిబ్బంది చెవులు కొరుకొంటున్నారు. శివార్చకుడు అయిన ఎన్. కార్తీక్ అర్చకుడు కూడా ఆగమ శాస్త్ర విరుద్ధంగా అమ్మవారి గర్భగుడిలో విధులు చేయటానికి ఈ కోటా ప్రసాద్ అర్చకుడి అండదండలు ఉన్నాయని స్వయంగా ఎన్.కార్తీక్ నిర్భయంగా చెప్పుకోవడం కొస మెరుపు. 2023 దసరా శరన్నవరాత్రులలో బడా వ్యాపారవేత్త నందకిషోర్‌ను గర్భగుడిలోకి తీసుకువెళ్లినట్టు 2024 దసరా శరన్నవరాత్రులలో ఎన్. కార్తిక్ ఇంకా ఎంత మందిని తీసుకువెళతాడో అని దుర్గగుడి పైన మిగిలిన అర్చకులు, సిబ్బంది అందరూ భయ ఆందోళనతో గుసగుసలాడుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ సృజన ఇకనైనా ఈ సంఘటన మీద తగు విచారణ చేసి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

---

సామాన్య భక్తులకు సంతృప్తికర అమ్మవారి దర్శనం కల్పించడంతో పాటు ఎటువంటి లోటుపాట్లుకు తావు లేకుండా అధికారులు సమన్వయంతో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అందుకు తగిన ఏర్పాట్లను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన అధికారులను ఆదేశించారు.

# దసరా వస్తుందయ్యా..



- అధికారుల సమన్వయంతో దసరా ఉత్సవాల విజయవంతానికి కృషి
- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన..
- దసరా ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లపై మీడియా సమావేశంలో పాల్గొన్న పోలీస్ కమీషనర్ ఎస్ వి.రాజశేఖర్ బాబు, ఎమ్మెల్యే వై. సుజనా చౌదరి

**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 18, మనం న్యూస్ :** అక్టోబర్ 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహించనున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై బుధవారం నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు, శాసనసభ్యులు వై.సుజనా చౌదరిలు సంబంధిత శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంద్రకీలాద్రి పై వేంచేసి యున్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు ముమ్మరం చేయాలన్నారు. భక్తుల మనోభావాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సామాన్య భక్తులకు సైతం సంతృప్తికరమైన దర్శనం కల్పించేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఘాట్ రోడ్డులో కొండచ రియలు విరిగి పడకుండా ఇప్పటికే దేవస్థానం పటిష్ట (మిగతా 2లో..

---

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన

# ఏపీ ఎంపీఎ సభ్యులు



**మైలవరం, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** ఏపీ సచివాలయంలో సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథిని తన ఛాంబర్‌లో కలిసి పుష్ప గుచ్ఛాలిచ్చి, సన్మానించిన ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు శ్రీరామ్ యాదవ్, విలేఖల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అక్రిడిటేషన్ కార్డులు, విలేకరులు ఇళ్ల స్థలాలు, విలేకరులు వృత్తిలో 25 సంవత్సరాలు నిండిన వారికి ప్రతి నెల పెన్షన్ అందించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో (ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు) విజయ్ బాబు, (జిల్లా ఉపాధ్యక్షులు) మరకాల గోపి, (సెక్రటరీ) కళ్యాణపు సూర్య ప్రకాష్ రావు (పిఆర్ఓ) శ్రీనివాస రావు, ఇసుక రాజేష్, వివి వెంకటేశ్వరరావు, ఏపీ ఎంపీఎ సభ్యులు పాల్గొన్నారు.

---




## పారిశుధ్య కార్మికుల సేవలు

# వెలకట్టలేనివి

- ప్రతిరోజు ఎన్నో జీవితాల్లో ఆరోగ్య దీపాలను వెలిగిస్తున్నారు

– కలెక్టర్ నాగరాణి

**భీమవరం, సెప్టెంబర్ 18, మనం బ్యూరో :** బుధవారం భీమవరం ఆదర్శనగర్‌లో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోటు కిట్స్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అల్లూరి వెంకట రాఘవరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డిటిడిసి బాబు సుమారు రూ.1.50 లక్షల విలువ కలిగిన 380 రెయిన్ కోట్ కిట్లను పారిశుద్ధ కార్మికులకు అందజేయు నిమిత్తం సమకూర్చడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు నడిచే దేవుళ్ళని కొనియాడారు. మన అందరి ఆరోగ్య బాధ్యతలు వారే మోస్తున్నారన్నారు. పరిశుభ్రతకు మన వంతు సహకారం అందిస్తేనే వారి కష్టాన్ని కొంతైనా తగ్గించగలిగిన వారమవుతామన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లోనే చెత్తను ఉంచాలని, అలాగే గృహాల్లోని చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందజేయాలన్నారు. మన ఇంటి తోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచేందుకు ఆలోచన చేయాలని, ఇంటిలోని చెత్తను డ్రయిన్స్ లో వేయడం ఎక్కడపడితే అక్కడ వేయడం చేరాదన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు అక్టోబర్ 2 వరకు జరుగుతాయని, మన ఆలోచనలో పరుశుభ్రతపై మార్పు రావాలని, అది నిరంతరం కొనసాగాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి వెంకట రాఘవరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డిటిడిసి బాబు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ అల్లూరి వంశీకృష్ణ, ట్రస్ట్ మెంబర్ డాక్టర్ ప్రియాంక వర్మ, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

---

ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు రూలక్ష, 1016లు చెక్కును అందజేసిన కరుగోరుమిల్లి సర్పంచ్ అల్లం పద్మావతి సూర్యప్రకాష్

## సీఎం రిలీఫ్ ఫండ్‌కి

# రూ.లక్షల చెక్కు



**ఆచంట, సెప్టెంబర్ 18 మనం న్యూస్**

బుడమేరు వరదలు కారణంగా ముంపుకు గురై సర్వం కోల్పోయిన వరద బాధితులకు సహాయార్థం ఆచంట మండలం కరుగోరుమిల్లి గ్రామంలో సేకరించిన లక్ష,1016లు రూపాయల చెక్కును ముఖ్యమంత్రి సహాయ నిధికి అందచేయాలని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు బుధవారం ఆయన స్వగృహంలో సర్పంచ్ అల్లం పద్మావతి సూర్యప్రకాష్ అందజేశారు. వరద బాధితులకు సహాయార్థం ఆపన్న హస్తాన్ని అందించాలని సంకల్పంతో విరాళాలు సేకరించడం జరిగిందని పద్మావతి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల లక్ష్మణరావు మాజీ సొసైటీ అధ్యక్షులు, ఏపీ సీడ్ మాజీ డైరెక్టర్ సలాది మురళీకృష్ణ ముత్యాల వెంకటేశ్వరరావు ఉంగరాల గణేశ్వరరావు జనసేన పార్టీ అధ్యక్షుడు సలాది శ్రీధర్ టిడిపి సీనియర్ నాయకులు కె .నాగరాజు ముత్యాల బాబి రాజు చిరుమిల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దసరా వస్తుందయ్యా..

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకుందని అయినప్పటికీ ముందస్తు జాగ్రత్తగా మరింత అప్రమత్తంగా అధికారులు ఉండాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. దసరా ఉత్సవాలలో ప్రతి రోజు లక్ష మందికి పైగా మూలా నక్షత్రం రోజు రెండు నుండి మూడు లక్షల మంది వరకు భక్తులు అమ్మవారి దర్శనానికి వచ్చే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. క్యూలైన్‌లలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దాతల సహకారంతో త్రాగునీరు, పాలు, అల్పాహారం అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మూలా నక్షత్రం రోజు అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున గౌరవ ముఖ్యమంత్రి వర్యులు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జి. సృజన తెలిపారు. పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాధి మంది అమ్మవారి దర్శనానికి తరలివస్తారన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాకు చెందిన పోలీసులతో పాటు ఇతర జిల్లాల నుండి 3,500 మంది సిబ్బంది సేవలను దసరా ఉత్సవాలలో వినియోగించనున్నామన్నారు. ఏర్పాట్ల పరిశీలనకు ప్రతి నిర్ణీత ప్రాంతం, సెక్టార్ (రంగం)కి ఒక ప్రత్యేక అధికారి పరిశీలనలో ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.

దుర్గా ఘాట్ సమీపంలో గల కమాండ్ కంట్రోల్ ద్వారా దసరా ఉత్సవాల నిర్వహణను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక శాసనసభ్యులు వై. సుజనా చౌదరి మాట్లాడుతూ గతం కంటే మరింత మెరుగ్గా దసరా ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఈ ఏడాది భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఉత్సవాలు మరింత వైభవంగా నిర్వహించేందుకు భక్తుల సలహాలు సూచనలు పొందేందుకు ప్రత్యేక వైబ్ సైట్‌ను రూపొందించాలని తెలిపారు. వృద్ధులు, విభిన్నప్రతిభావంతులు విఐపిలు, వివి ఐపిలకు ప్రత్యేక టైమ్ స్లాట్‌లను కేటాయించి వారికి ముందుగానే తెలియపరిచి ఆయా సమయాలలోనే అమ్మవారి దర్శనం కల్పించేలా చర్యలు తీసుకుంటే సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉంటాయని ఆయన సూచించారు. భక్తులకు హోల్డింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేసి నిరీక్షణ లేకుండా త్వరితగతిన అమ్మవారి దర్శనం కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆలయ ఈవో కె.ఎస్. రామరావు మాట్లాడుతూ ఈ ఉత్సవాలలో అమ్మవారు పది అవతారాలలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారన్నారు. అక్టోబర్ 3వ తేదీన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి, 4న శ్రీ గాయత్రీ దేవి, 5న అన్నపూర్ణ దేవి, 6న శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి, 7న శ్రీ మహాచండీ దేవి, 8న శ్రీ మహలక్ష్మి దేవి, 9న శ్రీ సరస్వతి దేవి, (మూలా నక్షత్రం) 10న శ్రీ దుర్గాదేవి, 11న శ్రీ మహిషాశురమర్థినీ దేవి, 12న శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారి అలంకారంతో దర్శనం ఇస్తారన్నారు. అక్టోబర్ 9వ తేదీన అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారన్నారు. ఆన్లైన్ టికెట్ లేకుండా వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రిసెప్షన్, టోల్‌గేట్, హోమ్ టర్నింగ్, పున్నమి ఘాట్, వియంసి ఆఫీస్, కలెక్టర్ ఆఫీస్, స్టేట్ గెస్ట్ హౌస్, మోడల్ గెస్ట్ హౌస్, హెడ్ వాటర్ వర్క్స్, బస్టాండ్, రైల్వేస్టేషన్‌ల వద్ద కరెంటు టికెట్ బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వినాయకుడి గుడి నుండి టోల్‌గేట్ ద్వారా కొండపైన హోం టర్నింగ్ వరకు మూడు క్యూ లైన్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓం టర్నింగ్ వద్ద ఉచిత దర్శనం, వి ఐ పి క్యూ లైన్లతో కలిపి మొత్తం 5 క్యూ లైన్లు ఉంటాయన్నారు. భక్తులకు త్రాగునీరు అందించేందుకు ఈ ఏడాది వాటర్ ప్యాకెట్లతో పాటు వాటర్ బాటిల్సు సరఫరా చేయనున్నామన్నారు. కనకదుర్గానగర వద్ద ప్రత్యేక ప్రసాదం కౌంటర్లుతో పాటు కొండపైన ఓం టర్నింగ్ వద్ద ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నామని 25 లక్షల లడ్డులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రథం సెంటర్, మున్సిపల్‌ఆఫీసు, సీతమ్మ వారి పాదాలు, కుమ్మరి పాలెం, పున్నమి ఘాట్ వద్ద ఉచిత చెప్పుల స్టాండ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు స్నానమాచరించేందుకు సీతమ్మ వారి పాదాల వద్ద 500 షవర్స్, పున్నమి ఘాటు వద్ద 100, భవాని ఘాట్ వద్ద 100 షవర్స్‌లతో పాటు 150 తాత్కాలిక మరుగు దొడ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భక్తులకు అమ్మవారి ఉచిత ప్రసాదం కింద పులిహోర, కట్టు పొంగలి, దద్దోజనం, సాంబారు అన్నం మహామండపం ఎదురుగా గల ఖాళీ ప్రదేశంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, సూచనలు సలహాల మేరకు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు సిబ్బంది సహకారంతో దసరా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని ఆలయ ఈవో అన్నారు. సమావేశంలో డిసిపిలు గౌతమి శాలి, యం. కృష్ణమూర్తి నాయుడు, అడిషనల్ డిసిపిలు జి. రామకృష్ణ, యం. రాజరావు, డిఆర్వో వి. శ్రీనివాసరావు, ఆర్‌డివో భవాని శంకర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, దేవస్థానం ఈఈలు ఎల్. రమ, కోటేశ్వరరావు, వివిధ విభాగాల సూపరింటెండెంట్‌లు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం

- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య
- మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధికారులు కౌన్సిల్ సభ్యులతో స్వచ్ఛత ర్యాలీ




**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** జగ్గయ్యపేట పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ నందు నిర్వహించిన స్వచ్ఛత హీ ర్యాలీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొనుట ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు. డెంగ్యూ, మలేరియా వ్యాధుల నుండి పరి రక్షించుకోవచ్చని తెలిపారు.నీటి కాలుష్యాన్ని నియంత్రించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు, కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు,గొట్టే నాగరాజు, ఇర్రి నరసింహారావు, గింజుపల్లి వెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతో ఆరోగ్యం పదిలం






**గాజువాక, విశాఖపట్నం, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** పోషక విలువల గొప్పతనం ప్రతి ఒక్కరు గుర్తించాలని,పౌష్టిక ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చని,ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి ఉద్యమంలా మొక్కలు నాటేందుకు స్వచ్ఛంధంగా ముందుకు రావాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ల లీలారాణి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పిలుపుమేర న్యూట్రిషన్ మంత్ సందర్భంగా వి ఎస్ ఇ జెడ్‌లో లీ ఫార్మా లిమిటెడ్, లీ హెల్త్ డొమొయిన్ ఇండియా సంస్థల అధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. లీ ఫార్మా లిమిటెడ్, లీ హెల్త్ డొమొయిన్ ఇండియా సంస్థల సంయుక్త అధ్వర్యంలో ప్రాజెక్ట్ స్మూత్ వాక్ పేరుతో కేంద్ర ప్రభుత్వం పిలుపుమేర పోషణ మాఘ్ 2024 సందర్భంగా సంస్థ ప్రతినిధి ఆళ్ళ లీలారాణి చేతులమీదుగా విఎస్ఇ జెడ్ పరిపాలన కార్యాలయ సముదాయ ప్రాంగణంలో పోషక అవగాహన సదస్సు మరియు జె డి సి రోషిని చే ఏక్ పేడ్ మాకి నామ్ పేలో భాగంగా మొక్కను నటించే కార్యక్రమం జరిగింది. అనంతరం 100 మందికి పైగా మహిళలకు ఉచిత రక్త పరీక్షలను వెల్నెస్ సెంటర్లో నిర్వహించారు.

ఈ సందర్భంగా లీ ఫార్మా డైరెక్టర్ లీలారాణి మాట్లాడుతూ మహిళలు నిరంతరం ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,రోగనిరోధక శక్తిని పెంచుకునే ఆహారాన్ని తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు. తల్లి ఆరోగ్యంగా ఉంటేనే చిన్నారులు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. మనిషి జీవన విధానంలో పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతలు మనపై ఉన్నాయని,అందరు ఎవరికి చేతనైన విధంగా గ్రామల్లో, పట్టణాల్లో, ఇళ్ళలో మొక్కలు నాటేందుకు కృషి చేయాలని లీలారాణి కోరారు. ఈ కార్యక్రమంలో లీ ఫార్మా ఉద్యోగులు, హోబుల్ బెలోస్ సంస్థ ఉద్యోగులు, ఎస్ఇజెడ్ పారిశృద్ధ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్లోకి కర్వ్ ఎస్.యు.వి.కు పే కారును విడుదల చేసిన టాటా మోటార్స్

### ఆకర్షణీయమైన ధరలలో ప్రజలకు అందుబాటులో ఉందన్న షోరూం ప్రతినిధులు..






**గాంధీనగర్, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** వాహనాల తయారీలో దిగ్గజంగా పేరుగాంచిన టాటా మోటార్స్ వారు "కర్వ్ ఎస్.యు.వి.కూ పే" నూతన కారును విజయవాడ, నిడమానూరులో ఉన్న డీలర్ గారపాటి ఆటోవెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో లాంఛనంగా విడుదల చేశారు.. ఎం.డి. కె.వి.ఎస్. ప్రకాశరావు, హైకోర్ట్ న్యాయవాది జి.వి. మాధవరాజు , పిన్నమనేని సాయికృష్ణ, మోడల్ డైరి ఎండి ఐశ్వర్య, అతుల్ ఆటోస్ ఎండీ నీరజ్ చంద్ర, మరియు ఫైనాన్స్ కంపెనీల మేనేజర్లు సంయుక్తంగా కారును బుధవారం సాయంత్రం మార్కెట్లోకి విడుదల చేశారు.. "కర్వ్ ఎస్.యు.వి.కూ పే" కారు ఎలక్ట్రిక్, పెట్రోల్, డీజిల్ వేరియ%ళి%ట్స్లో ఉంటాయని, 6 స్పీడ్ మాన్యువల్ లేదా 7 స్పీడ్ డ్యూయల్ క్లచ్ ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్తో తయారవుతాయని కంపెనీ ప్రతినిధులు తెలిపారు., ఈ ట్రాన్స్ మిషన్ సిగ్మెంట్లో తొలి డీజిల్ కారు ఇదేనని వారు తెలియజేశారు. ఈ కార్లు ఆధునిక హంగులతో అమర్చబడి ఉన్నాయనీ ప్రతి ఒక్క వాహన ప్రేమికుడుకి నచ్చుతుందని చెప్పారు.

ఈ కారు ఆకర్షణీయమైన ఎక్షోరూం ప్రారంభపు ధర రూ.9.99 లక్షలు మాత్రమే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టాటా కంపెనీ ప్రతినిధులు, గారపాటి టాటా సీఈఓ కునుమిల్లి జాహ్నవి వినియోగదారులు, ఫైనాన్షియర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుజు డి-మ్యాక్స్ వాణిజ్య వాహన శ్రేణిలో కొత్త క్యాబ్ ఛాసిస్ వేరియంట్




**గాంధీనగర్, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** తన డి-మ్యాక్స్ వాణిజ్య పికప్ వాహన శ్రేణిని విస్తరించినట్లు ఇసుజు ప్రకటించింది. కొత్త ఇసుజు డి-మ్యాక్స్ 1.7 సింగిల్ క్యాబ్ క్యాబ్ ఛాసిస్ ఎస్?టిడి వేరియంట్ పాడైపోయేవి, ఎఫ్?ఎంసిజి, ఫుడ్ అండ్ క్యాటరింగ్, లాస్ట్ మైల్ డెలివరీ మొదలైన వివిధ వ్యాపారాలలో సుదూర ప్రయాణాలలో వాహనాల అప్లికేషన్స్ నిర్వహించే వినియోగదారుల అవసరాలను నెరవేరుస్తుంది. ఇటువంటి వినియోగదారులు ఇప్పుడు తమ వ్యాపార అవసరాలకు తగిన తమ సొంత లోడ్ బాడీలను నిర్మించుటకు అనుకూలత కలిగి ఉంటారు. ఇసుజు డి-మ్యాక్స్ వేరియంట్ ప్రగతిశీల వ్యాపార వినియోగదారులకు బహుముఖ ప్రజ్ఞ, విలువను అందించే ఉత్తమ పికప్ ఎంపిక అవుతుందని ఇసుజు మోటార్స్ ఇండియా డెప్యూటి మేనేజింగ్ డైరెక్టర్ టోరుకిషిమోటో పేర్కొన్నారు.

## గతేడాది 98 శాతం మిరప రైతులు గ్రాసియాను ఉపయోగించారు




**గుంటూరు, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** గతేడాది 98 శాతం మిరప రైతులు గ్రాసియాను ఉపయోగించారని, ఇది మిరప పంటలకు సమర్థవంతమైన చీడ పీడల నివారిణి అని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ వెల్లడించింది. దక్షిణాదిలోని మిరప మార్కెట్‌లలో నిర్వహించిన సర్వే ఫలితాలను విడుదల చేస్తూ, 57 శాతం మంది రైతులు 15-35 రోజులు మధ్య గ్రాసియాను ఉపయోగించారని కంపెనీ వెల్లడించింది. మిరప పంటలో 15-25 రోజుల దశలో గ్రాసియాను పిచికారీ చేస్తే తామర పురుగు (త్రిప్స్) నుంచి దీర్ఘకాలిక నియంత్రణను అందిస్తుంది. రైతుల్లో 71 శాతం మంది గత సంవత్సరం రెండు సార్లు కంటే ఎక్కువగా గోద్రెజ్ అగ్రోవెట్ గ్రాసియాను ఉపయోగించారు. గ్రాసియా అనేది రైతులకు అత్యంత ప్రజాదరణ పొందిన, గో-టు-బ్రాండ్ అని ఇది పునరుద్ఘాటిస్తుందని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు ఎన్.కె అన్నారు.

## నెట్టెం రఘురామను మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిల్ సభ్యులు గింజపల్లి వెంకటరావు



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** ఇటీవల నారా లోకేష్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన జగ్గయ్య పేట మున్సిపాలిటీ 31 వ వార్డు కౌన్సిల్ సభ్యులు గింజుపల్లి వెంకట్రామయ్య మాజీ మంత్రి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం పట్టణంలోని నెట్టెం రఘురాం నివాసంలో కలిసిన వెంకట్రావు ఈ సందర్భంగా నెట్టెం రఘురాం కు ఆత్మీయ సత్కారం చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యార్డ్ చైర్మన్ గింజుపల్లిరమేష్, వైవిఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా మూడు ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లను ప్రారంభించిన అమెజాన్

**గాంధీనగర్, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** రాబోయే పండుగ సీజన్‌కు ముందస్తుగా అమెజాన్ ఇండియా, ఢిల్లీ ఎన్‌సీఆర్, గౌహతి, పాట్నాలలో మూడు కొత్త ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లను ప్రారంభించామని ప్రకటించింది. ఈ కొత్త ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు ప్రస్తుతం అమెజాన్‌కు ఉన్న ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లకు విస్తరణ కాగా, ఇవి ఉత్తర, తూర్పు భారతదేశంలోని వినియోగదారులకు డెలివరీ వేగాన్ని గణనీయంగా పెంచుతాయి. ఈ పెట్టుబడులు ఈ రాష్ట్రాల్లోని విక్రేతలకు వినియోగదారులను చేరువ చేయడం ద్వారా వారికి మెరుగైన సేవలందించడంలో సహాయపడతాయి. అదే విధంగా ఈ ప్రాంతానికి ఆర్థిక ప్రోత్సాహాన్ని అందిస్తూ వేలాది కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయి. ఈ ఉద్యోగాలు అమెజాన్ కార్యకలాపాల నెట్‌వర్క్‌లో పూర్తి సమయం, పార్ట్ టైమ్ అవకాశాలతో సహా అనేక రకాల పాత్రలను కలిగి ఉంటాయి. ఈ భవనాలన్నీ రాబోయే పండుగ సీజన్‌కు సిద్ధంగా ఉంటూ, పని చేయడానికి సిద్ధంగా ఉన్నాయి.

# గాయపడిన పాత్రికేయులు అల్లిసత్యనారాయణను పరామర్శించిన ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** ఇటీవల భారీగా కురిసిన వర్షాల సందర్భంగా వార్తల కవరేజీ కోసం వెళ్ళిన సీనియర్ పాత్రికేయులు హెచ్‌ఎంటీవీ రిపోర్టర్ అల్లిసత్యనారాయణ ప్రమాదవశాత్తు గాయపడి కాలుకు ఫ్యాక్చర్ కాగా ఆపరేషన్ అనంతరం నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలిసి ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం రఘురాం అల్లి సత్యనారాయణ ను పరామర్శించారు. బుధవారం పట్టణంలోని డాలర్స్ కాలనీలోని అల్లి సత్యనారాయణ నివాసానికి వెళ్లి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహ పాత్రికేయులు అల్లి లక్ష్మీ కిషోర్, అల్లి రవిచంధ్ నేతలు గింజపల్లి రమేష్ సంక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# చవితి నవ రాత్రుల సందర్భంగా విరాళం అందజేసిన లంక లితష్..



**మైలవరం, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** స్థానిక దేవుని చెరువులోని 11వ రోడ్లోలోని ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహాలను వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా విగ్రహాలను భక్తి శ్రద్ధలతో దర్శించి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న లంక లితిష్. దేవుని చెరువులోని 11 వ రోడ్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని సందర్శించిన లంక లితీష్ స్థానిక నాయకులుతొ కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని, రూ 5000 లు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల రాధా, దూరు బాలకృష్ణ, జల్లి కృష్ణ, బుడిపూటి వెంకటరావు, తెలుగు యువత, నాయకులు కార్యకర్తలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవా 'ర్యాలీ'




**పాలకొల్లు, సెప్టెంబర్ 18, మనం ప్రతినిధి :** స్వచ్ఛత హి సేవా 'కార్యక్రమంలో భాగంగా చింతపర్రు గ్రామ పంచాయతీ ఏరియాలో సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి శివరామకృష్ణ మరియు సిబ్బంది గణేష్, వైద్య సిబ్బంది, డ్వాక్రా మహిళలు,స్కూల్ టీచర్‌లు, అంగన్ వాడి వర్కర్స్, స్కూల్ పిల్లలతో గ్రామంలో 2కే ర్యాలీ నిర్వహించడం జరిగింది.

# పాములపాటి భవ్య జన్మదినం సందర్భంగా పుస్తకాల పంపిణీ



**మైలవరం, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** స్థానిక ఓబులాపురం తెలుగు దేశం పార్టీ నాయకుడు పాములపాటి సత్యనారాయణ రెడ్డి కుమార్తె భవ్య జన్మదినం సందర్భంగా ఓబులాపురం స్కూల్లో కేక్ కట్ చేసి, తనతొ చదువు తున్న పిల్లలకు పుస్తకాలు పెన్నులు పిల్లలకు ఉపయోగపడే విద్యా సామాగ్రి అందజేశారు పాములపాటి సత్యనారాయణ రెడ్డి, ఈ కార్యక్రమంలో నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ నేటి కాలంలో అంతర్జాలానికి అంకితం అవుతున్న విద్యార్థులను పుస్తకాల వైపు మళ్ళించాలనే ఆలోచనలతో పుస్తకాలు పంపిణీ చేపట్టారని పాములపాటి సత్యనారాయణ రెడ్డి అభినందనీయుడని నాగేశ్వరరెడ్డి అన్నారు.

# మొక్కలు నాటండి.. భవిష్యత్ తరాల ఆరోగ్యం కాపాడండి



**జగ్గంపేట, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** కాకినాడ జిల్లా జగ్గంపేట, స్థానిక గోకవరం రోడ్డులో గల ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల వద్ద మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా తల్లి పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, డ్రోమా పిడి అడపా వెంకటలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ పాఠంశెట్టి నారాయణమూర్తి, జిల్లా పంచాయతీ రాజ్ అధికారి సౌజన్య భారతి కాలేజీ విద్యార్థిని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో తల్లి పేరుతో ఒక మొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడి భావితరాలకు ఆరోగ్యాన్ని ఇవ్వాలని ముఖ్యంగా ఒక ఉద్యమ రూపంలో జగ్గంపేట నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలోనూ మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకుని లక్ష పళ్ళ మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ పీడీ సహాయ సహకారాలు అందించాలని మొక్కలను పెంచేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు 60 సంవత్సరాలు పైబడినఉపాధి కూలీలను ఉపయోగించి మొక్కలకు నీళ్లు రక్షణకు ఉపయోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, జడ్పీటీసి బిందు మాధవి రఘురాం, ఎమ్మార్వో, ఎండిఓ, ఉపాధి హామీ ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



**గ్రామ సర్పంచ్ కోలాటి రాధ**


**పాలకొల్లు, సెప్టెంబర్ 18, మనం ప్రతినిధి :** పాలకొల్లు మండలం కాపవరం గ్రామ పంచాయతీ నందు బుధవారం రోజున గ్రామ సర్పంచ్ కోలాటి రాధ గారి ఆధ్వర్యంలో "స్వచ్చతా హి సేవా " కార్యక్రమంలో భాగంగా 2 వ రోజు పంచాయతీ శానిటరీ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం చేసి. యూపీ స్కూల్ విద్యార్థులకు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా పోషకాహారం పైన. వ్యక్తిగత పరిశుభ్రత పైన. సీజనల్ వ్యాధుల పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం స్వచ్ఛత సేవా కార్యక్రమం పై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోలాటి రాధ, ఉపసర్పంచ్ అంగర వీర భద్ర కుమార్, వార్డు మెంబెర్స్, పంచాయతీ సెక్రటరీ డి. శ్రీనివాస్, లంకలకోడేరు ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు, అంగన్వాడీ సూపరవైజర్ సత్యవేణి, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది. పంచాయతీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్,, స్కూల్ టీచర్లు, గ్రామంలోని మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ లు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# చంద్రగూడెం సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా రావుల సుబ్బారావు



**మైలవరం, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** స్థానిక చంద్ర గూడెం గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ 4వ మహాసభ ఘనంగా జరిగింది, మొదటిగా స్థానిక పంచాయతీ సెంటర్లో శాఖ కార్యదర్శి రావుల సుబ్బారావు జెండా ఆవిష్కరణ చేశారు, అనంతరం మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి.ఆంజనేయులు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రం లోనూ, నిరుద్యోగ సమస్య పేదరికం పెరిగి పోతుందని, కేంద్ర ప్రభుత్వం పేదల కష్టాలను మరిచి పెట్టుబడుదారులకు కొమ్ము కాసే విధంగా విధానాలు తీసుకొస్తుందని ఈ విధానాలతో రైతులు, కార్మికులు, పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పెట్టుబడి దారి విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్య ఉద్యమాలకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామ శాఖ మహాసభ లో రావుల సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, గ్రామ సమస్యలపై పలు తీర్మానాలు చేశారు, హిందూ స్మశాన వాటిక కేటాయించాలని, గ్రామంలో డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని, కొత్తచెరువును రిజర్వాయర్ గా మార్చి బుడమేరు వరద నీటిని మలచాలి, అర్హులైన వారికి మరుగు దొడ్లు మంజూరు చేయాలి, గ్రామంలో క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపులు నిర్వహించాలి, పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి, తీర్మానాలను ఆమోదించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఆర్ రమేష్ ,సిహెచ్ సుధాకర్, చంద్రగూడెం శాఖ కమిటీ సభ్యులు భీమడోలు ముత్తయ్య, మంద తిరుపతిరావు, రాజులపాటి నాగేశ్వరరావు, శివయ్య, పజ్జూరి విజయలక్ష్మి, రెడ్డి నరసింహారావు, మట్ట నాగేశ్వరరావు, పీడే నాగరాజు, పాల్గొన్నారు.

# యల్,బి,ఆర్,సి విద్యార్థులకు సర్వీసు (సేవా) సర్టిఫికెట్లు అందించిన స్థానిక మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్



**మైలవరం, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** విద్యతో పాటుగా అన్ని రంగాలలో ముందుఉంటూ సమాజిక భాద్యతగా సమాజానికి సేవలందిస్తున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల్లోను, ఫీజు రీయంబర్స్, స్కాలర్షిప్ లోను ఎంత ఉపయోగపడే సేవా సర్టిఫికెట్స్ ని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ నందు మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధ, కాలేజ్ ప్రిన్సిపాల్ కె. అప్పారావు విద్యార్థులకు అందించారు. మొత్తం 40 మంది విద్యార్థిని, విద్యార్థులకు సేవా సర్టిఫికెట్స్ అందించారు. ఈ సందర్భంగా సుధ మాట్లాడుతూ కాలేజ్ విద్యార్థులు చదువు కి మాత్రమే పరిమితం కాకుండా ట్రస్ట్ ద్వారా నిర్వహించే సేవా కార్యక్రమాలలో పాల్గొంటున్నారని, ఇటీవల మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ కార్యక్రమం నందు వారు చేసిన సర్వీసు పట్ల విద్యార్థులను అభినందించారు. ప్రిన్సిపాల్ కె, అప్పారావు మాట్లాడుతూ చదువుతో పాటు సామజిక సేవ చేయాలనీ ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలకు హాజరవ్వాలని కోరారు. మరీ ముఖ్యంగా మన కాలేజ్ నందు నార్త్ సౌత్ ఫౌండేషన్ వారిచ్చే స్కాలర్షిప్ రెన్యువల్ కొరకు ఈ సేవా సర్టిఫికెట్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఇటువంటి సర్టిఫికెట్స్ అందించినందుకు ట్రస్ట్ అధ్యక్షురాలు కోయసుధను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమం లో నార్త్ సౌత్ ఫౌండేషన్ స్కాలర్షిప్ కోఆర్డినేటర్ గూడూరు నాగి రెడ్డి పాల్గొన్నారు.

# రికార్డ్ స్థాయిలో హనుమాన్ దేవాలయ హుండీల ఆదాయం 14,36,287 లక్షలు

**హనుమాన్ జంక్షన్, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** హనుమాన్ జంక్షన్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో బుదవారం హుండీలు లెక్కించగా, 14,36, 287/- లక్షల రూపాయలు వచ్చినట్లు దేవాలయ ఇఓ కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు. ఇది 105 రోజుల అడాయమన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారిక ఏ సుజన్ కుమార్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మన్ పావులూరు రామారావు, గరికిపాటి నాగేశ్వరరావు (చంటి) మట్టా శ్రీనివాసరావు, వడ్డి వాసవి సేవ బృందం సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఆపదలో ఉన్న ఆడపడుచులను ఆదుకున్న మాజీ సి.ఎం.జగన్



**యు.కొత్తపల్లి, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం పట్టణం సితారామపురం గ్రామము, మరియు యు.కొత్తపల్లి మండలం కొండేవరం పంచాయతీ కాశి వారి పాకలు గ్రామానికి చెందిన శ్రీమతిమైలవరపు లోవలక్ష్మి, శ్రీమతి వాసంశెట్టి శ్రీలక్ష్మి, ఇటీవల పిఠాపురం నియోజకవర్గంలో ఏలేరు వరద ముంపు ప్రాంతాలలో పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని మహిళలు ఇద్దరు కలిసి వారి ఆవేదనను తెలియజేయడం జరిగింది, వారి గృహాలను పూర్తిగా ధ్వంసం చేయటం వారి రెండు కుటుంబాలను పూర్తిగా నష్టపరిచి, వారిని నిరాశలను చేయటం జరిగిందని, ప్రభుత్వ అధికారులకు తెలియజేసిన ఏవిధమైన సహకారం అందలేదని,వారి యొక్క ఆవేదనను తెలియజేయడం జరిగింది.ఈ సంఘటనకు కారకులైన వ్యక్తులపై స్థానిక పోలీసు వారికి మరియు జిల్లా పోలీస్ గ్రీవెన్స్ వారికి తెలియజేసిన సరైన చర్యలు తీసుకోలేదని, వారి కష్టాలను శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి స్వయంగా వివరించడం జరిగింది.ఈ విషయంపై స్పందించి అక్కచెల్లెల ఆవేదనను అర్థం చేసుకొని, కేసు విషయంపై వైయస్ఆర్ పార్టీ లీగల్ టీంను పంపించి వారికి న్యాయపరంగా సహకారం అందించాలని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా వారు పూర్తిగా నష్టపోయిన పరిస్థితులు అర్థం చేసుకొని వారి కుటుంబాలకు రాష్ట్ర వైఎస్ఆర్సిపి పార్టీ తరపున ఆర్థిక సహాయం అందించాలని,శ్రీమతి పోలవరపు లోవలక్ష్మికి ఒక లక్ష రూపాయలు మరియు వాసంశెట్టి శ్రీలక్ష్మికి 50 వేల రూపాయలను పిఠాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ గారు మరియు వైఎస్ఆర్సిపి నాయకుల సమక్షంలో అందజేయడం జరిగింది.

# పేకాట నిర్వాహకులపై రౌడీ షీట్స్ ఓపెన్ చేస్తా - సిఐ ఆశోక్ కుమార్



**కె.గంగవరం, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** రామచంద్రపురం సర్కిల్ పరిధిలో ఎవరైనా పేకాట, కోడి పందాలు నిర్వహిస్తే నిర్వాహకులపై రౌడీ షీట్స్ ఓపెన్ చేస్తామని రామచంద్రపురం సిఐ కె.ఆశోక్ కుమార్ హెచ్చరించారు. బుధవారం స్థానిక మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. రామచంద్రపురం నియోజకవర్గంలో ఎక్కడైనా పేకాట ఆడినా, కోడిపందాలు వేసినా ఊపిక్షంచేది లేదన్నారు.వీటిని ఉక్కుపాదంతో అణిచి వేయాలని తమకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయన్నారు.వీటిని రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు అర్థం చేసుకుని ఇందుకు సంబందించిన సమాచారం ఏమైనా ఉంటే సిఐ, ఎస్ఐలకు తెలియజేయాలన్నారు.ఈ పండుగల సీజన్లలో అస్లీల నృత్య ప్రదర్శనలు, అసాంఘిక కార్యక్రమాలు ఏర్పాటు చేసిన సహించేది లేదన్నారు. వీటిని ఏర్పాటు చేసిన వారిపై నాన్ బెయిల్ బుల్ కేసులు నమోదు చేస్తామన్నారు.రికార్డింగ్ డ్యాన్సులు ఏర్పాటు చేసి హిందూ దేవుళ్ళ ను పూజించే ప్రజల మనోభావాలను దెబ్బతీస్తే అటువంటి వారిపై పోలీస్ కేసులు నమోదు చేస్తామన్నారు. రికార్డింగ్ డ్యా న్సులు, పేకాట, కోడి పందాలు ఏర్పాటు చేసినట్లు ఏదైనా సమాచారం ఉంటే తనకు, లేదా ఎస్ ఐ లకు, కంట్రోల్ రూమ్ నెంబర్ లకు, 112 లకు తెలియజేయాలన్నారు.

# జూనియర్ కళాశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన సీఐ అశోక్ కుమార్

**కె.గంగవరం, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** ప్రతి విద్యార్థి సత్ప్రవర్తనతో ముందుకు నడవాలి లేకుంటే కళాశాల జీవితాన్ని వీడి జైలు జీవితం గడపాల్సి వస్తుందని రామచంద్రపురం సిఐకె అశోక్ కుమార్ సున్నితంగా హెచ్చరించారు. కళాశాలలో బుధవారం ఉదయం జూనియర్ కళాశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. రామచంద్రపురం కృత్తివేంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాలలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఏ వీరన్న అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో సీఐ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు పోస్కో చట్టం అంటే ఏమిటి టీనేజ్ వయసులో 18 ఏళ్లు నిండకుండా లైసెన్సు లేకుండా బైక్ నడిపితే వచ్చేటటువంటి అనర్థాలు చట్టం తీసుకునేటటువంటి చర్యలు గురించి వివరించారు పూర్తిగా 19 సంవత్సరాల వస్తేనే గాని యుక్త వయస్సు వచ్చినట్లు కాదని చిన్న వయసులో చేసినటువంటి చిన్న చిన్న పొరబాట్ల కారణంగా వివాహమైన తర్వాత ఎదుర్కొంటున్న వేధింపులు తదితర అంశాలపై చర్చించారు ముఖ్యంగా మత్తు పదార్థాలైనా మద్యం గంజాయికి యువత దూరంగా ఉండాలని లేకుంటే జీవితం సర్వనాశనం అవుతుందని గమనించాలన్నారు ఈ సందర్భంగా తొలుత సీఐ అశోక్ కుమార్ ను జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ వీరన్న పూర్వ విద్యార్థి సంఘం నాయకుడు సిరిగినేడి దుర్గాప్రసాద్ తదితరులు సీఐ అశోక్ కుమార్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.



# పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలి

- గుమ్ములూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మావతి.
- పాలు,గుడ్లు, కూరగాయలు, ఆకుకూరలు, చేపలు, మాంసం, వంటివి ఆహారంగా తీసుకోవాలి

**పోడూరు, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** పాలకొల్లు ప్రాజెక్టు, పోడూరు మండలం, గుమ్ములూరు సెక్టార్, గుమ్ములూరు మెయిన్ నెంబర్ 46 అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ సూపర్వైజర్ ఎం ఎం పద్మావతి ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలా కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు ఆర్ బేబీ సరోజినీ, జి మంగతాయారు, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు అందరూ కలిసి గృహ సందర్శనలు చేసి వెయ్యి రోజుల సంరక్షణపై గర్భవతులకు బాలింతలకు పిల్లలకు తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టిక ఆహారాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు ఆహారంలో అన్ని పోషక విలువలు ఉన్న సమతుల్య ఆహారం తీసుకోవాలని మరీ ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందించే బాలామృతం పిల్లలకు ఏ విధంగా తినిపించాలో తల్లులకు అవగాహన కల్పించారు. సెక్టార్ సూపర్వైజర్ పద్మావతి మాట్లాడుతూ పాలు గుడ్లు ఆకుకూరలు కాయగూరలు చేపలు మాంసం వంటి పోషక విలువలు గల



ఆహారాన్ని తీసుకుని ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని సాగించాలని అన్నారు.

# ప్రతీఒక్కరూ తమ పరిసరాలలో దోమల నివారణ చర్యలు చేపట్టాలి

పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు – స్వగ్రామం బర్రింకలపాడులో మలాథియాన్ స్ప్రేయింగ్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి



**జీలుగుమిల్లి, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** ప్రతీఒక్కరూ గ్రామాలలో తమ ఇంటి పరిసరాలలో దోమల నివారణ చర్యలు చేపట్టాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.మూడవ విడత దోమల నివారణ చర్యలలో భాగంగా బుధవారం తాటియాకులగూడెం గ్రామపంచాయతీలోని ఎమ్మెల్యే స్వగ్రామం బర్రింకలపాడులో మలాథియన్ స్ప్రేయింగ్ పనులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దోమల వలన డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మలాథియాన్ స్ప్రేయింగ్ పనులు ప్రతీ ఇంటికి సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.అలాగే స్ప్రేయింగ్ అవసరమైన ప్రాంతాలను గుర్తించాలని అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనమా రాంబాబు,ఎస్.యు.ఓ వి.పెద్దిరాజు,హెచ్ వి నాగరత్నం,పంచాయతీ కార్యదర్శి వీరలక్ష్మి, ఏ.ఎన్.ఎంలు,ఆశాలు పాల్గొన్నారు.

# యువమోర్చ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు వేడుకలు






**నందిగామ, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** కంచికచర్ల పట్టణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ (74) పుట్టినరోజు వేడుకలు ఎన్టీఆర్ జిల్లా మీడియా కన్వీనర్ భారతీయ జనతా యువమోర్చ కాలవ మహేష్ బాబు ఆధ్వర్యంలో ముఖ్య అతిథి పల్నాడు జిల్లా ఇన్ చార్జ్ భారతీయ జనతా యువమోర్చ గొటిక శివకృష్ణ రెడ్డి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గొటిక శివకృష్ణ రెడ్డి మాట్లాడుతూ,మన ప్రధాని స్వామి వివేకానంద తత్వాన్ని స్వీకరించారు. ఇతరుల కోసం బతికేవాళ్లే బతకగలరన్న సామెతను స్కూల్ విద్యార్థిగా ఉన్నప్పటి నుంచే మోదీ పాటిస్తున్నారు.మోదీ లాంటి నాయకుడు మన దేశంలో ఉన్నందుకు మనెంతో గర్వ పడాలి.

అలాగే ఇందుకు గానూ కృతజ్ఞతతోనూ ఉండాలి.మోదీ కారణంగానే ప్రపంచం మొత్తం భారతదేశాన్ని ఎంతో గౌరవంగా చూస్తోంది.భారతీయులమని చెప్పుకునేం దుకు మేమెంతో గర్విస్తున్నాం' అని శివకృష్ణ రెడ్డి తెలిపారు.అలాగే మహాత్మా గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు పలు సేవ కార్యక్రమాలు జరుగుతాయని వాటిలో ముఖ్యంగా రక్తదాన శిబిరాలు, మొక్కులు నాటడం,60 సంవత్సరాల పై పడిన వారి అందరికీ హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని . ఆ తర్వాత ప్రధానికి శుభాకాంక్షలు తెలుపుతూ, "భారతదేశం కోసం మీరు చేస్తున్న అద్భుతమైన ప్రయత్నాలకు మా అందరి నుండి ధన్యవాదాలు సర్. జన్మదిన శుభాకాంక్షలు' అని శివకృష్ణ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల భారతీయ జనతా యువమోర్చా సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్ జోన్ జిమ్ క్రీడాకారుల ప్రతిభ



**మైలవరం, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** అమలాపురం లో జరిగిన ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో, మైలవరం ఫిట్ జోన్ జిమ్ క్రీడాకారులు గోల్డ్, సిల్వర్, బ్రొన్జ్ మెడల్స్ తో ప్రతిభ కనబరిచారు,

(1)పి, హిమసంజన..57 కె జి కేటగిరీ (సబ్ జూనియర్ బ్రోన్జ్ )

(2)ఎమ్, శ్రీలక్ష్మి 67 కేజీ కేటగిరీ (గోల్డ్ మెడల్ మాస్టర్ 1)

(3)కె. వరలక్ష్మి,, 76 కేజీ కేటగిరీ,, (గోల్డ్ మెడల్ మాస్టర్ 1)

(4) డి. సీతయ్య,,66 కేజీ కేటగిరీ,సబ్ జూనియర్ బ్రోన్జ్ మెడల్)

(5)పి, ప్రదీప్ కుమార్,, 74 కేజీ కేటగిరీ బ్రోన్జ్ మెడల్ మాస్టర్ 1

(6) కె.ఈశ్వర్రావు,, 83 కేజీ కేటగిరీ,, సిల్వర్ మెడల్,రాష్ట్ర స్థాయి లో మెడల్స్ సాధించిన క్రీడాకారులను మరియు కోచ్ బూడిపుటి వెంకట్రావు ని, ఎన్ టీ ఆర్ డిస్ట్రిక్ట్ పవర్ లిఫ్టింగ్ సెక్రటరీ వి, మల్లేశ్వర్రావు, మరియు ప్రెసిడెంట్ గంట వెంకటేశ్వర్లు, మరియు మైలవరం పట్టణ ప్రముఖులు అభినందించారు, మరియు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

- సెక్టార్ సూపర్వైజర్ మోహనరాణి




**పోడూరు, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** పాలకొల్లు ప్రాజెక్టు, పోడూరు మండలం పోడూరు సెక్టార్, పండితవిల్లూరు అంగనవాడి కేంద్రం13లో బుధవారం సెక్టార్ సూపర్వైజర్ కె మోహనరాణి ఆధ్వర్యంలో పౌష్టికాహారం మాసోత్సవాల కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పండిత విల్లూరు గ్రామ టిడిపి అధ్యక్షులు నామాల శ్రీనివాస్, నిమ్మన గణేష్, కొండేటి రామకృష్ణ, కొండేటి కనకదుర్గ, పాల్గొని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు, తల్లులకు కిశోర బాలికలకు పౌష్టికాహార విషయంలో పలు సలహాలను సూచనలను అందించారు. తదనంతరం సెక్టార్ సూపర్వైజర్ మోహనరాణి మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు తల్లులు కిశోర బాలికలు తీసుకునే ఆహారం, అలాగే ఆరోగ్య విషయంలో జాగ్రత్తలను తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందించే బాలసంజీవని కిట్టును తీసుకుని ఉపయోగించుకుని పాలు గుడ్లు ఆకుకూరలు, కూరగాయలు చేపలు మాంసం వంటి పోషక ఆహారం తీసుకోవాలని తెలియజేశారు, అలాగే ఎప్పటికప్పుడు బరువు ఎత్తును దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

# "స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం"



**మైలవరం, సెప్టెంబర్ 18 మనం న్యూస్ :** స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా వెల్వడం1 సచివాలయం పరిధిలో బ్లీచింగ్ చల్లించడం జరిగింది. వెల్వడం సచివాలయం పరిధిలోగల పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు, కిట్టు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా వెల్వడం గ్రామంలో బ్లీచింగ్ చెల్లించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సచివాలయం సిబ్బంది ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.